క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్ల పరిశీలన



పరిశీలిస్తున్న తహసీల్దార్ జాహెద్‌పాషా

కాల్వశ్రీరాంపూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వ పాఠశాలలను తహసీల్దార్ జాహెద్ పాషా మంగళవారం పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అనువైన వసతులు పరిశీలిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఆర్‌ఐ నర్సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

గణపతి హోమం



సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి సమీపంలో ఉన్న శివాలయంలో గణపతి హోమం నిర్వహించారు. మంగళవారం శ్రీసంకటహర చతుర్థి సందర్భంగా పలు రకాల పూజలను పూజారి నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పలువురు భక్తులు పాల్గొనగా పూజారి పారువెల్ల రమేశ్‌శర్మ పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

రామగుండం: బీజేపీ బీసీ మోర్చా అంతర్గాం మండల అధ్యక్షుడు ఆదిమూలం నరేశ్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన నియామకానికి సహకరించిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, మద్ది తిరుపతిగౌడ్, రామ్మూర్తిగౌడ్, గాదె సుధాకర్‌కు నరేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గడపగడపకూ కాంగ్రెస్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామంలో మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ నినాదంతో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఎంపీటీసీ రావి సదానందం ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. నాయకులు చిలుముల మల్లేశ్, భూమయ్య, మొగిలి, రమేశ్, ఖాదర్‌పాషా, మల్లయ్య పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపెల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా వ్యవసాయ భూములను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే దుర్మార్గమైన విధానాలు రూపొందించారని ఆరోపించారు. నాయకులు ఎండీ కాజా, లక్ష్మణ్, రాజలింగం, రవి, రాజయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేటకు చెందిన అనవేన హన్మంతుకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.24వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం లబ్ధిదారునికి అందజేశారు. సర్పంచ్ కొండ వెంకటేశ్, ఎంపీటీసీ కామ శ్రీనివాస్, నాయకులు అంజయ్య, కుమార్, లక్ష్మణ్, నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షుడిగా నరేశ్

పాలకుర్తి: కాంగ్రెస్ ఓబీసీ మండల మండలాధ్యక్షుడిగా పుట్నూర్ గ్రామానికి చెందిన వైద్య నరేశ్ నియామకమయ్యారు. డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం నరేశ్‌కు నియామకపత్రం అందజేశారు.

ఆధార్ సెంటర్ లేక తిప్పలు

- ఏడాదిగా పనిచేయని వైనం
- అవస్థలు పడుతున్న సుల్తానాబాద్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు
- వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్



సుల్తానాబాద్ సీఎస్‌సీ కేంద్రం వద్ద లబ్ధిదారుల పడిగాపులు

సుల్తానాబాద్: ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం పనిచేయక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదికిపైగా ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో ఇటీవల సుల్తానాబాద్ మున్సిపల్‌తో పాటు 29 గ్రామాల ప్రజలు రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు.

మున్సిపాలిటీతో పాటు 29 గ్రామపంచాయతీలకు ఆధారం

సుల్తానాబాద్ మున్సిపాలిటీతో పాటు 29 గ్రామ పంచాయతీలకు సుమారు 60వేల పైచిలుకు జనాభాకు ఒకటే ఆధార్ కేంద్రం ఉండడంతో సమస్య తీవ్రమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు ప్రజలు అధికారులు కోరినప్పటికీ స్పందించకపోవడంతో సమస్య తీవ్రమైంది. ఆధార్ కార్డుతో బ్యాంకులో ఖాతా పొందడంతో పాటు సిమ్‌కార్డు తీసుకోవడం ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ వరకు ప్రతి పనికి ప్రస్తుతం ఆధార్‌కార్డు ఉంటేనే పని. ఆధార్‌లో సవరణలు చేయడంలో మోసాలు జరుగుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం ఇటీవల పలు మార్పులు తీసుకొచ్చింది.

ఆధార్‌లో మార్పు కోసం ఇబ్బంది..

పుట్టిన తేదీ, లింగమార్పిడి, ఆధార్ కార్డులో చిరునామా మార్పు చేయాలంటే కమిషనర్, తహసీల్దారు జారీచేసే ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలి. ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకుఖాతా పుస్తకం, విద్యుత్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ పుస్తకం వంటి వాటిల్లో చిరునామా సరైంది ఉంటే వాటి ద్వారా మార్చుకోవచ్చు. ఇలా ప్రతీదానికి ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిందే. సుల్తానాబాద్‌లో ఆధార్ సెంటర్ లేక ప్రజలు తప్పని తిప్పలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వెంటనే ఏర్పాటు చేయాలి



సుల్తానాబాద్‌లో ఏడాదికిపైగా ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్‌లో సవరణల కోసం పెద్దపెల్లికి వెళ్లాల్సి వస్తోంది. సుల్తానాబాద్‌లోనే ఆధార్ కేంద్రం ఉంటే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వెంటనే ఏర్పాటు చేయాలి.

– నిషాద్, వార్డుకౌన్సిలర్, సుల్తానాబాద్

వారంరోజుల్లో ఏర్పాటు



ప్రజాప్రతినిధులు అధికారులు అడగకముందే జిల్లా ఉన్నతాధికారులకు మీసేవ కేంద్రం ఏర్పాటు చేయాలని లేఖ రాశాం. ఉన్నతాధికారులు సైతం సానుకూలంగా స్పందించారు. వారం రోజుల్లో మీసేవ కేంద్రం సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేస్తాం.

– మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్, సుల్తానాబాద్

బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు: సంక్షేమాన్ని చూసి ప్రజలు ఆశీర్వదించి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లోకపేట, ముప్పిరితోట, రాములపల్లి, ర్యాకల్‌దేవుపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, సర్పంచులు ప్రభావతి, ఐలయ్య, సౌమ్య, విజయేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎల్లవ్వ, ప్రేమలత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాయకులు సర్ల అంజయ్య, సంతోష్, బాపు, శ్రీనివాస్, మనోజ్, రవి, శ్రీకాంత్, శ్రీను, జాఫర్ ఉన్నారు.

60ఏళ్లకు రైతుల కల సాకారం

- ప్రారంభానికి ముస్తాబైన సొసైటీ, గోదాం పక్కాభవనాలు



ముస్తాబైన సొసైటీ భవనం, గోదాం భవనాలు

ఓదెల: మండలంలోని పొత్కపల్లి సొసైటీ భవనం, గోదాం నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి ముస్తాబయ్యాయి. 1962లో పొత్కపల్లి సొసైటీని ప్రారంభించారు. ఇందులో 2600 మంది రైతులు సభ్యత్వం పొందారు. దాదాపు 60 ఏళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతోంది. అరకొర సౌకర్యాలతో అద్దె భవనంలో కొనసాగుతుండటంతో రైతులు ప్రజాప్రతినిధులు ఇబ్బందులకు గురయ్యారు. చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో గోలి అంజిరెడ్డి పక్కాభవనాల గురించి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా సహకారం సంఘం చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పక్కాభవనాల కోసం నాబార్డు నిధుల కింద రూ.80లక్షలు మంజూరు చేశారు. దీంతో రైతులకు అన్ని హంగులతో పక్కాభవనం నిర్మించారు. రైతులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేటీఆర్‌ను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదు



మాట్లాడుతున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్: బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు చింతకుంట విజయరమణారావుకు లేదని ఎంపీపీ బాలాజీరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల చరిత్ర ప్రజలందరికీ తెలుసని, హామీలే తప్ప ఆచరణలో విఫలం అవుతారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రేంచందర్ రావు, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, ముత్యం రమేశ్‌గౌడ్ ఉన్నారు.

నేడు గ్రామాల సందర్శన

సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల, మియాపూర్, చిన్నబొంకూరు గ్రామాల్లో బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గ్రామ సందర్శన కార్యక్రమం ఉందని, విజయవంతం చేయాలని ఎంపీపీ బాలాజీరావు, పార్టీ మండల అధ్యక్షుడు పురం ప్రేంచందర్‌రావు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కమిటీలు బీజేపీ గెలుపు కోసం పనిచేయాలి



మాట్లాడుతున్న క్రాంతికుమార్

ముత్తారం: రానున్న అసెంబ్లీ ఎన్నికలో బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి గెలుపు కోసం కమిటీ సభ్యులు పనిచేయాలని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ముత్తారంలో మంగళవారం బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్, ఇన్‌చార్జి బిరుదు గట్టయ్య అధ్యక్షతన నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా మారం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు సారయ్య, ఇసంపల్లి శ్రీనివాస్, కత్కూరి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అమ్ము శ్రీనివాస్, చొప్పరి సమ్మయ్య, కార్యదర్శులుగా దాసరి ప్రశాంత్, బుదారపు సంతోష్, సైండ్ల కుమార్, పిట్టల రాయమల్లు, మూడుపోజ్ వెంకటరాజం, కోశాధికారి శేరు సంపత్, సభ్యులుగా ఎర్ర నరేశ్, కాసివొజ్జుల మల్లయ్య, అలువోజు మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ మండల అధ్యక్షుడు కుమార్ తెలిపారు. అలాగే కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా దేవునూరి కొముర‌య్య, ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షుడిగా మినుగు చక్రి, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా పెద్ది లక్ష్మీరాజం ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ నైట్‌హాల్ట్ బస్సు సర్వీసు పునరుద్ధరణ

కాల్వశ్రీరాంపూర్: టీఎస్ ఆర్టీసీ కరీంనగర్ టు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నైట్ హాల్ట్ బస్సు సర్వీసు పునరుద్ధరించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి సుజాత గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఆర్టీసీ కరీంనగర్ టు డిపో మేనేజరు స్పందించి సోమవారం నుంచి నైట్ సర్వీసు పునరుద్ధరించారు. ఈ ప్రాంత నుంచి చిరు వ్యాపారులు కూరగాయల వ్యాపారులు, కిరాణ వ్యాపారులు, వస్త్ర వ్యాపారులు కరీంనగర్ పట్టణాల నుంచి కొనుగోలు చేసి ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో విక్రయిస్తారు. వీరందరితోపాటు విద్యార్థులకు, కరీంనగర్‌లోని హాస్పిటళ్లకు వెళ్లే రోగులకు ఈ నైట్ ఆర్టీసీ బస్సు సర్వీసు ఉపయోగపడుతుంది. ఆర్టీసీ బస్సు నైట్ సర్వీసు పునరుద్ధరించడంతో మండల ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

జ్యోతినగర్: రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ సర్రాశాలపల్లెలో మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్ కలవచర్ల కృష్ణవేణితో కలిసి రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా భవన్‌కు భూమిపూజ చేశారు. మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత, పుష్పలత, వెంగల బాపు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై వినతి

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామపంచాయతీలో సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ నుంచి గుంటూరుపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని దెబ్బట భానుచందర్ మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వినతిపత్రం అందించారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పద్మశాలీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతంలో పద్మశాలీ సంఘం భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోగా మిగిలిన పనులు పూర్తి చేసేందుకు రూ.10లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బి.అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్ పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు

రామగుండం: కాంగ్రెస్ అంతర్గాం టీటీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు దండుగుల సంధ్యారాణి తన అనుచరులతో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలై పార్టీలో చేరానన్నారు.

ఎస్సీ సెల్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

రామగిరి: మండలంలోని ఆదివారంపేటలో మంగళవారం ఎస్సీ సెల్ గ్రామ నూతన కమిటీని మండల అధ్యక్షుడు మంథని రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నూరి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గొడిశల మల్లేశ్, గొడిశల కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా చిప్పకుర్తి స్వామి, కోశాధికారిగా కన్నూరి రాకేశ్, సలహాదారులుగా గొడిశల రాజయ్య, కన్నూరి బానయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంచందర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీలర్లు లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దు



మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

సుల్తానాబాద్: రేషన్‌కార్డు లబ్ధిదారులను డీలర్లు ఇబ్బంది పెట్టొద్దని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులో వారందరికీ ఈ కేవైసీ చేసుకోవాలని చెప్పాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని తెలిపారు. డిసెంబర్ 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని సమాచారం రావడంతోనే సమావేశం ఏర్పాటు చేశామని, ప్రజలను ఇబ్బంది పెట్టినట్టు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌ఐలు శ్రీలత, రమ్య ఉన్నారు.

రేషన్ బియ్యం సమస్య పరిష్కరించాలి

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో నెలకొన్న రేషన్ బియ్యం సమస్యను పరిష్కరించాలని మంగళవారం ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ముత్తారంలో తహసీల్దార్ బండి రాజేశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు. అక్కడి డీలర్ సస్పెండ్ కాగా ఐదునెలలుగా రేషన్ బియ్యం రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశామన్నారు. జేసీ ఆదేశాల మేరకు తహసీల్దార్‌ను కలిశామని ఎంపీటీసీ తెలిపారు. రేషన్ బియ్యం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారని ఆమె చెప్పారు.

విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడిగా కాచే

మంథని: రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడిగా మంథనికి చెందిన న్యాయవాది, రైతు నాయకుడు శశిభూషణ్ కాచేను కమిషన్ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు నియమించారు. వివిధ రంగాలకు చెందిన 13మందితో కమిటీ పునర్ వ్యవస్థీకరిస్తూ రాజపత్రం విడుదల చేశారు. కాగా మంగళవారం నియామక పత్రం సభ్యులకు చేరింది.

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయం

పెద్దపల్లిరూరల్: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని దివ్యాంగులకు 121 బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అనిత, సుష్మ, పెద్దపల్లి సీడీపీవో కవిత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనగర్తి, పొత్కపల్లి, మడక, శానగొండ గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా జమ్మికుంట, సుల్తానాబాద్ వైపులకు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

✦ పెంచిన వేతనాలు ఇచ్చేదాకా సమ్మె చేస్తాం

పెద్దపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను పెంచి ఇచ్చేదాకా సమ్మె చేస్తామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేశ్ తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు పెంచిన జీతాలను వారి ఖాతాల్లో జమ చేసే వరకు సమ్మె విరమించేది లేదన్నారు.

✦ సన్మానం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లోని గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కమిటీల సభ్యులను మంగళవారం ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ సన్మానించారు. రెండు గ్రామాల అధ్యక్షులు భూసారపు నర్సయ్యగౌడ్, పల్లె వీరస్వామిగౌడ్ పాల్గొన్నారు.

✦ రహదారి పనులు ప్రారంభం

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీఆదివరహస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పనులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రహదారి నిర్మాణం కోసం ఎన్‌ఆర్ ఈజీఎస్‌లో రూ.50లక్షల నిధులు మంజూరు కాగా నిర్మాణ పనులు ప్రారంభించారు.

✦ లలితపల్లిలో ఉచిత వైద్యశిబిరం

ఎలిగేడు: ఎలిగేడు అనుబంధ గ్రామమైన లలితపల్లిలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఫార్మాసిస్టు అర్షద్, సూపర్‌వైజర్ లక్ష్మన్, ఏఎన్‌ఎం శిరీష, పద్మ, స్వప్న, సరస్వతి పాల్గొన్నారు.

✦ కీచులాటపల్లెలో..

జూలపల్లి: మండలంలోని కీచులాటపల్లెలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి సంపత్‌రెడ్డి మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో సర్పంచ్ కొత్త శకుంతల, రవీందర్, హెచ్‌వీ వసంత పాల్గొన్నారు.

✦ పూర్తిస్థాయిలో రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని భూపతిపూర్‌లో రేషన్ సరుకులు నాలుగు నెలలుగా సరిగ్గా అందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కవ్వంపెల్లి జమున మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కొన్నేళ్లుగా మహిళా సంఘం సభ్యురాలి పేరు మీద నడుపుతున్న రేషన్ షాపు తమకు కావాలని కొందరు గతంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా ఆమెను తొలగించి ఐతరాజుపల్లి గ్రామ రేషన్ డీలర్‌కు ఇన్‌చార్జికి అప్పగించారని, దీంతో సరుకులు సరిగ్గా అందకపోగా, ఈకేవైసీ చేయించుకోలేక పోతున్నారని తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి పూర్తిస్థాయిలో రేషన్ సరుకులు అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

✦ మండలస్థాయి ఆటల పోటీలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఇండియా మిషన్ హైస్కూల్ లో జరిగిన మండల స్థాయి ఆటల పోటీలకు మున్సిపల్ 18వవార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళవారం మండలస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు.

✦ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సుల్తానాబాద్: మహిళా సంఘాల ఆర్పీలకు సీఎం కేసీఆర్ వేతనాలు పెంచడంతో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆర్పీలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం నాయకులు జమున, జైభూన్, సరోజన ఉన్నారు.

కేటీఆర్ చిత్రపటానికి..

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు లింగమూర్తి, లక్ష్మీనారాయణ, సుదర్శన చారి, రామ్మూర్తి, శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

✦ నూతన ప్రణాళికలపై అవగాహన ఉండాలి

జూలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ప్రణాళికలపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాధికారి కవిత సూచించారు. మండల కేంద్రంలోని ఎంఆర్సీ కారాయలయంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు.


రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలి



ప్రచారం చేస్తున్న విజయరమణారావు

జూలపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల బతుకులు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని, అధికారంలోకి రాగానే ప్రజలకు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, నాయకులు లోక జలపతిరెడ్డి, గండు సంజీవ్, పొట్యాల శంకర్, బండి స్వామి, కొమ్మ పోచాలు, బొట్ల వెంకటేశ్, కనకట్ల నర్సింగం, సిరికొండ కొమురయ్య, మహంకాళి అంజయ్య పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. రేకుర్తి లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన వైద్యశిబిరంలో గ్రామస్తులు పరీక్ష చేయించుకున్నారు. కంటి సమస్యలు ఉన్న 42 మందిని ఉచిత చికిత్స కోసం రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. సర్పంచ్ కట్కం రవీందర్, ఉప్పరి శ్రీనివాస్, గుమ్మడి సతీశ్, బెల్లంకొండ జయపాల్‌రెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, మీసాల సత్యనారాయణ, మట్ట రాంరెడ్డి పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని యాత్ర ఎందుకు



మాట్లాడుతున్న వైనాల రాజు

కమాన్‌పూర్: జెడ్పీటీసీ ఎన్నికల్లో జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మండల ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చని యాత్రలు ఎందుకు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఆకుల ఓదెలు, నాయకులు బాద్రపు శంకర్, కుక్క రవి, అప్సర్, రాజు, సతీశ్, మధు, గట్టయ్య పాల్గొన్నారు.